బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన అందరి బాధ్యత

ఉమెన్ సేఫ్టీవింగ్ ఎస్పీ అశోక్‌కుమార్

వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న జిల్లా అధికారులు

మామిళ్లగూడెం, జూన్ 29 : సమాజంలో బాలకార్మిక వ్యవస్థే లేకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీ వి.అశోక్‌కుమార్ అన్నారు. జూలై 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమంలో భాగంగా అడిషనల్ డీజీపీ శిఖా గోయెల్(ఉమెన్ సేఫ్టీ వింగ్) ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్షించారు. జిల్లాల వారిగా తప్పిపోయిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్పించడం, అనాథలకు పునరావాసం కల్పించేందుకు సమన్వయంతో ముందుకుసాగాలని సూచించారు.వరైనా వీధిబాలలను చూసినప్పుడు డయల్ 1098, 112, 100 లేదా స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అడిషన్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్-10 సమర్థవంతంగా చేపడుతున్నట్లు తెలిపారు. సమావేశంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారులు లింగయ్య, లక్ష్మయ్య, సీఐ అహ్సా, ఆరోగ్యశాఖ డాక్టర్ ప్రమీల, డీసీపీవో టి.విష్ణువందన, కార్మికశాఖ అసిస్టెంట్ లేబర్ కమిషనర్స్ వెంగమాంబ, శాస్త్రి, యేసుపాదం, నాలుగు డివిజన్ల పోలీసు డివిజన్ ఎస్ఐలు, టీమ్ సభ్యులు, సీసీఆర్‌బీ ఏఎస్ఐ జ్యోతి, షేర్ ఓపెన్ షెల్టర్ కో-ఆర్డినేటర్, ఏఐడీ డిస్ట్ కో-ఆర్డినేటర్, డీసీపీయూ సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వర ఆసుపత్రిలో అరుదైన వైద్యం

సమావేశంలో వెల్లడించిన డాక్టర్ హర్షతేజ

సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ హర్షతేజ పేర్ల

ఖమ్మం సిటీ, జూన్ 29: ఖమ్మంలోని వెంకటేశ్వర ఆసుపత్రిలో ఓ వృద్ధురాలికి అరుదైన వైద్య చికిత్స అందించామని ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హర్షతేజ పేర్ల అన్నారు. సదరు దవాఖానలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 70 ఏళ్ల వయసున్న మహిళకు క్రిటికల్ కార్డియాక్ కండిషన్‌కు అత్యాధునిక ట్రాన్స్ క్యాథెటర్ అయోటిక్ వాల్ రిప్లేస్‌మెంట్ (టీఏవీఆర్) విధానంతో విజయవంతంగా చికిత్స చేశామని తెలిపారు. తీవ్రమైన గుండె వైఫల్యం, అధిక రక్తపోటుతో బాధపడుతున్న రోగికి కోమోరబిడిటీల కారణంగా సంప్రదాయ ఓపెన్ హార్ట్ సర్జరీ చేస్తే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని అన్నారు. అందుకని తక్కువ ఇన్వేసివ్ విధానం అవసరాన్ని గుర్తించి టీఏవీఆర్ విధానాన్ని ఎంచుకున్నామన్నారు. తొడ దమని ద్వారా నిర్వహించినట్లు వెల్లడించారు. వ్యాధిగ్రస్తమై విఫలమైన కవాటాన్ని క్యాథెటార్ పద్ధతిలో మార్పిడి చేయడంతో ఓపెన్ హార్ట్ సర్జరీని నివారించామని వివరించారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యం నిలకడగా ఉందని, త్వరలోనే సాధారణ జీవితంలోకి అడుగుపెడుతుందని అన్నారు.

PUBLIC NOTICE

It is hereby informed to the General Public that My Clients Gonela Tejasri D/o. Late Gonela Muralidhar and Gonela Durga Bhavani and Gonela Manoj Kumar S/o. Late Gonela Muralidhar and Gonela Durga Bhavani R/o. H.No. 15-17-271 (New) 7-3-271 (Old), Dwarakanagar, Khanapuram Haveli, Khammam Urban Mandal and District are having equal share in the share of their father i.e., Late Gonela Muralidhar in respect of the property H.No. 15-17-271 (New) 7-3-271 (Old), Dwarakanagar, Khanapuram Haveli, Khammam Urban Mandal and District is the schedule property. It is came to the knowledge of my clients that Smt.Gonela Viyalakshmi W/o. Late.Gonela Manohar Naidu, Gonela Ashok Naidu S/o. Late.Gonela Manohar Naidu, and Gonela Ashok Naidu S/o. Late.Gonela Manohar Naidu, R/o. H.No.15-17-271 (New) 7-3-271(Old), Dwarakanagar, Khanapuram Haveli, Khammam Urban Mandal and District have executed an agreement of sale by receiving advance to alienate the said property in favour of third parties without my client's knowledge to deprive legal rights of my clients in the said property.

Therefore it is informed you all that the General public and the persons whoever it may be entered into agreement of sale have to face risk and the legal consequences as per law along with Smt.Gonela Viyalakshmi W/o. Late.Gonela Manohar Naidu, Gonela Ashok Naidu S/o. Late.Gonela Manohar Naidu, and Gonela Suresh Naidu S/o. Late.Gonela Manohar Naidu.

SCHEDULE OF PROPERTY

All that the House of Two Florid RCC built up house and appurtenant house site to an extent of 450 square yards bearing No. H.No. 15-17-271 (New) 7-3-271(Old), Dwarakanagar, Khanapuram Haveli, Khammam Urban Mandal and District and bounded by: **North** : House and open place of Papaiah. **South** : 30 ft., width Road. **East :** House of Chava Janardhan. **West :** 60 ft., NSP Road.

RAVULAPATI SREENIVASARAO
ADVOCATE
Flat No.404, Sai Sarada Enclave, Road No.12, Banjara Hills, HYDERABAD – 500 034 Phone Nos. 55779785 / 9848213715
E-Mail-ravulapti61@gmail.com

ముగిసిన వర్క్‌షాపు

సత్తుపల్లిటౌన్, జూన్ 29 : సత్తుపల్లి పట్టణంలోని మదర్‌థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో గత మూడ్రోజులుగా జరుగుతున్న వర్క్‌షాపు శనివారం ముగిసింది. ఉద్యోగం పొందడానికి కావాల్సిన నైపుణ్యాలు మైకాస్ స్కిల్‌ల్యాబ్, హైదరాబాద్ వారి లీడర్‌షిప్ కోచ్ ఎ.సుధాకర్ వివరించారు. కళాశాల కరస్పాండెంట్ చలసాని సాంబశివ రావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ, టీఅండ్‌పీ సేల్ ఆఫీసర్ రాఘవరాజు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సత్తుపల్లి, జూన్ 29 : పట్టణంలోని జలగం వెంగళరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులకు తాత్కాలిక పద్ధతిన నియామకాలు చేపట్టేందుకు అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కే.విజయకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బోటనీ, డైరీసైన్స్ అధ్యాపక పోస్టులకు జూలై 5న ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. జూలై 4 సాయంత్రం 4 గంటలలోపు పూర్తి బయోడేటాను కళాశాలలో సమర్పించాలన్నారు.

ప్రతి రైతుకు 'రైతుభరోసా' ఇవ్వాలి

అభిప్రాయ సేకరణలో రైతులు

ముదిగొండ, జూన్ 29: వ్యవసాయం చేసే ప్రతి రైతుకు రైతుభరోసా ఇవ్వాలని రైతులు అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదికలో జరిగిన ప్రత్యేక సమావేశంలో రైతులు మాట్లాడారు. ఆరుగాలం కష్టపడి పంట పండించే రైతుకు ఎకరాలతో సంబంధం లేకుండా రైతుభరోసా ఇవ్వాల్సిందే అన్నారు. అభిప్రాయ సేకరణతో కాలయాపన చేయవద్దని, ఇప్పటికే సాగుకాలం మొదలైనందున త్వరితగతిన రైతుభరోసా అందించాలని కోరారు. కార్యక్రమంలో వరంగల్ సహకారశాఖ అధికారి పట్యానాయక్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ దశరథరాంరెడ్డి, రాధ, సొసైటీ చైర్మన్ యలగొండ స్వామి, ఏఈవో మౌనిక పాల్గొన్నారు.

దేశానికి వెన్నెముక రైతు

ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరాటౌన్, జూన్ 29 : దేశానికి వెన్నెముక రైతులే అని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. శనివారం వైరా సొసైటీ కార్యాలయంలో సొసైటీ అధ్యక్షుడు బొర్రా రాజశేఖర్, సెక్రటరీ బొల్లం రామకృష్ణ అధ్యక్షతన రైతుభరోసా పథకంపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని, ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని అన్నారు. అనంతరం రైతుభరోసా పథకంపై రైతుల నుంచి సలహాలు, సూచనలు తీసుకున్నారు. కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు వెంకటకోటారెడ్డి, హనుమంతరావు, వెంకటేశ్వర్లు, శ్రీను, కౌన్సిలర్ కోటయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీవో

ఎంత సాగుచేసినా రైతుభరోసా ఇవ్వాలి

ఖమ్మం రూరల్, జూన్ 29: ఎన్ని ఎకరాలు పంట సాగు చేసినా ప్రభుత్వం రైతుబంధు పథకం అందజేయాలని రైతులు కోరారు. శనివారం మండలంలోని చిన్నతండలో ఉన్న ఏదులాపురం సొసైటీ కార్యాలయంలో జరిగిన జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు, వ్యవసాయశాఖ, కోఆపరేటివ్ అధికారులు పాల్గొన్నారు. పలువురు రైతులు తమ అభిప్రాయాలను తెలిపారు. సమావేశంలో సొసైటీ చైర్మన్ జర్పుల లక్ష్మణ్‌నాయక్, మండల వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, ఏఈవో విజయ్ కుమార్, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

పంటసాగును బట్టి ఇవ్వాలి

పంట సాగు ఎంత జరిగితే అంత సాగుకు పంట పెట్టబడి సాయాన్ని ప్రభుత్వం అందజేయాలి. ప్రతి ఒక్కరూ వ్యవసాయం చేయాలి. అధిక దిగుబడులు సాధించాలి అంటే ప్రభుత్వం సాగు చేసిన ప్రతి భూమికి పథకం వర్తింపజేయాలి. ఈ పథకం వచ్చిన తరువాత బీడు భూములు కూడా సాగులోకి వచ్చాయి.

- గుత్తా నరేష్(రైతు- రామన్నపేట)

సాగు భూములకే సాయం చేయాలి

పంటల పెట్టుబడి సాయం సాగు చేసే రైతులకు, సాగు భూమికి మాత్రమే ఇవ్వాలి. బీడు, భూములు, ఇతర సాగు కానీ భూములకు ఇవ్వొద్దు. ఆంక్షలు పెట్టి నిజమైన రైతులను ఇబ్బంది పెట్టవద్దు.

- మద్ది కళింగరెడ్డి(సొసైటీ డైరెక్టర్-ఏదులాపురం)

చిన్నరైతు, పెద్దరైతు అని వేరు చేయొద్దు

రైతుబంధు పథకంలో చిన్నాపెద్ద అనే తేడా లేకుండా చూడాలి. రైతు అంటే రైతుగానే చూడాలి. ఎకరం నుంచి ఎంత సాగు చేసినా అంతసాగుకు రైతుబంధు ఇవ్వాలి. ప్రతి ఒక్కరికి రైతుబంధు సాయం చేస్తే అందరూ వ్యవసాయం చేస్తారు.

- బానోతు కిషన్, రైతు, పడమటితండ

కూసుమంచిలో అభిప్రాయాల సేకరణ

కూసుమంచి, జూన్ 29: కూసుమంచిలోని రైతు వేదికలో శనివారం జరిగిన సమావేశంలో వరంగల్ జాయింట్ రిజిస్ట్రార్ పోట్యానాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అనుబంధంగా ఉన్న సహకార సంఘాలు ఎప్పుడూ రైతుల కోసమే పని చేయాలని కోరారు. రైతుబంధు విషయంలో మీ అభిప్రాయాలను పూర్తిగా తెలియజేయాలని కోరారు. రైతులు ఎడవల్లి ముత్తయ్య, తాళ్లూరి రాజశేఖర్, శీలం గురుమూర్తి, బజ్జూరి మల్లారెడ్డి తమ అభిప్రాయాలను తెలిపారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ రామిరెడ్డి, సీనియర్ ఇన్‌ఫోటెక్ రవికుమార్, ఏడీఏ విజయ్‌చంద్ర, ఏవో వాణి, సీఈవో శేఖర్, ఏఈవోలు పాల్గొన్నారు.

ఎస్‌జీటీల బదిలీల్లో ఖాళీల తుది జాబితా విడుదల

తప్పనిసరి బదిలీల్లో 774 మంది టీచర్లు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 29: ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియలో భాగంగా సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ)ల బదిలీలకు సంబంధించిన ఖాళీల తుది జాబితా విడుదలైంది. ఉన్నతాధికారుల ఆమోదంతో ఆ ఖాళీల జాబితాను విద్యాశాఖ అధికారులు శనివారం అందరికీ అందుబాటులో ఉంచారు. ఈ బదిలీల్లో ఎనిమిదేళ్ల సర్వీస్ పూర్తయిన వారు తప్పనిసరిగా బదిలీ కానున్నారు. రెండేళ్ల సర్వీస్ పూర్తయిన వారు బదిలీకి అర్హులు. బదిలీకి దరఖాస్తు చేసుకున్న వారిలో మొత్తం 1,608 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. కాగా, వీరిలో తప్పనిసరి బదిలీకి ఉన్న టీచర్లు 774 మంది. వీరిలో ఎస్‌జీటీలు 765 మంది, హిందీ ఎల్‌పీ ఇద్దరు, పీఈటీ ఒకరు, మ్యూజిక్ టీచర్ ఒకరు, క్రాఫ్ట్ టీచర్లు ఐదుగురు ఉన్నారు. మొత్తం ఖాళీలు 1,550 ఉండగా క్లియర్ వేకెన్సీలను 776గా విద్యాశాఖాధికారులు ఆ జాబితాలో స్పష్టం చేశారు. బదిలీలకు సంబంధించిన ఆది, సోమవారాల్లో వెబ్ ఆప్షన్లకు అవకాశం ఇవ్వనున్నారు. వెబ్‌ఆప్షన్ల అనంతరం అలాట్‌మెంట్ ఆర్డర్లు వెలువడతాయని డీఈవో సోమశేఖరశర్మ తెలిపారు. ఈ ప్రక్రియలో సూపరింటెండెంట్ చావా శ్రీనివాస్, వజ్జా కిశోర్, ఎస్.శ్రీనివాస్, నందకిశోర్ రావు, దేవేందర్‌కుమార్, యూసఫ్‌పాషా పాల్గొన్నారు.

విశ్రాంత జీవితాన్ని ఆనందంగా గడపాలి

అధికారుల ఉద్యోగ విరమణల సభలో అదనపు కలెక్టర్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్

మామిళ్లగూడెం, జూన్ 29: ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగ విరమణ తప్పదని అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్ అన్నారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్లు చెన్నాప్రగడ సత్యనారాయణ, తిరుమలాచారి, హౌజింగ్ ఏఈ శోభన్‌బాబులు ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా కలెక్టరేట్‌లో శనివారం వారికి ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇన్నాళ్లూ ఎంతో అంకితభావంలో పనిచేశాని గుర్తుచేశారు. ఇకముందు విశాంత జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అధికారులు రాజేశ్వరి, అరుణ, సునీల్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది: డీఈవో

రఘునాథపాలెం, జూన్ 29: విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని డీఈవో సోమశేఖరశర్మ పేర్కొన్నారు. ఇలాంటి వృత్తిని మించిన వృత్తి మరోటి లేదని అన్నారు. మండలంలోని వీ వెంకటాయపాలెం ప్రాథమిక పాఠశాలలో శనివారం జరిగిన అక్కడి ప్రధానోపాధ్యాయుడు వేమిశెట్టి మోహన్‌దాస్ ఉద్యోగ విరమణ సభలో డీఈవో మాట్లాడారు. పాఠశాల అభ్యున్నతి కోసం మోహన్‌దాస్ చేసిన కృషిని గుర్తు చేశారు. ఎంఈవో శ్రీనివాస్, సంఘాల నేతలు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు యలమద్ది వెంకటేశ్వర్లు, శ్రీమన్నారాయణ, యరగర్ల హనుమంతరావు, రాయల నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

'నాసా ఒలింపియాడ్'లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో శ్రీచైతన్య ప్రిన్సిపాళ్లు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 29: ఖమ్మంలోని శ్రీచైతన్య ఇంటర్నేషనల్ ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థులు నాసా స్పేస్ సెటిల్‌మెంట్ కాంటెస్ట్‌లో జాతీయస్థాయిలో సత్తా చాటారని తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య తెలిపారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు బెన్య, హెమకేశ్, నిశాంత్, బాలుశ్రీశౌరి, అఖిల్‌లు రూపొందించిన ఆస్ట్రనోవా ప్రాజెక్ట్ ఆ పోటీల్లో ద్వితీయ బహుమతి సాధించినట్లు చెప్పారు. నికోలస్ ప్రాజెక్ట్ తృతీయ బహుమతి సాధించిందన్నారు. కాగా, ప్రతిభ చూపిన విద్యార్థులను విద్యాసంస్థల డీజీఎం చేతన్ మాధుర్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాళ్లు శర్మ, నాగప్రవీణ తదితరులు శనివారం వారి పాఠశాలలో అభినందించారు.

మెగా ఫుడ్‌పార్క్ పరిశీలన


మెగాఫుడ్ పార్క్‌ను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో సన్యాసయ్య

సత్తుపల్లిటౌన్, జూన్ 29 : బుగ్గపాడులోని మెగాఫుడ్ పార్క్‌ను డీఆర్‌డీవో సన్యాసయ్య, ఈజీఎస్ ఏపీడీ వెంకటపతిరాజు శనివారం సందర్శించారు. ఫుడ్‌పార్క్‌లోని ప్రాసెసింగ్ యూనిట్లు, జిల్లా సమాఖ్య ద్వారా మంజూరైన ప్లగ్ అండ్ ప్లే ప్రాసెస్ యూనిట్ పనిచేసే విధానం, తొాపురి మామిడి 10 ఎంఎం డైస్ వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో సైడ్ ఇన్‌చార్జి రామకృష్ణ, డీపీఎం శ్రీనివాస్, ఏపీఎం సుబ్బారావు, సీసీలు రామారావు, శ్రీనివాస్, కృష్ణ, నరేందర్ పాల్గొన్నారు.

డీఎస్ శ్రీనివాస్‌కు వద్దిరాజు నివాళి

'ధర్మపురి' మృతి పట్ల నామా, తాతా సంతాపం

డీఎస్ పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న వద్దిరాజు

ఖమ్మం, జూన్ 29: మాజీ మంత్రి, మాజీ ఎంపీ ధర్మపురి శ్రీనివాస్(డీఎస్) పార్థివదేహానికి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర నివాళులర్పించారు. డీఎస్ మరణవార్త గురించి తెలుసుకున్న వద్దిరాజు.. శనివారం హైదరాబాద్‌లోని అతడి నివాసానికి చేరుకొని ఆయన పార్థివదేహంపై పూలమాలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ధర్మపురి శ్రీనివాస్ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. డీఎస్ కుమారులు సంజయ్, అరవింద్‌లను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉమ్మడి రాష్ట్రానికి, తెలంగాణకు ఆయన చేసిన సేవలను

నామా, తాతా సంతాపం..

డీఎస్ మృతికి ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు శనివారం వేర్వేరు ప్రకటనల్లో సంతాపం వ్యక్తం చేశారు. మంత్రిగా, ఎంపీగా ఉమ్మడి రాష్ట్రానికి, తెలంగాణకు ఆయన విశేష సేవలందించారని గుర్తుచేశారు.

రమేశ్ రాథోడ్ మృతికి నామా సంతాపం

ఆదిలాబాద్ మాజీ ఎంపీ రమేశ్ రాథోడ్ మృతికి కూడా ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. టీడీపీ, బీఆర్ఎస్ పార్టీల్లో ఉన్నప్పుడు రమేశ్ రాథోడ్‌తో కలిసి పనిచేసిన సందర్భాలను నామా గుర్తుచేసుకున్నారు. రమేశ్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

'సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు'

ఖమ్మం సిటీ, జూన్ 29: వర్షాకాలం ప్రారంభమైనందున జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని డీఎంహెచ్‌వో డాక్టర్ మాలతి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరుడు మలేరియా, డెంగీ, చికున్‌గున్యా, అతిసారం, టైఫాయిడ్ వంటి వ్యాధుల కేసులు జిల్లాలోని ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా నమోయ్యాయో గుర్తించి ఈ ఏడాది ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. జిల్లా రాపిడ్ యాక్షన్ టీం, అంటు వ్యాధుల నివారణ బృందాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో మందుల కొరత లేదని అన్నారు. స్ప్రేయింగ్ కోసం టెమోఫాస్ పైరేత్రం వంటి మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పుష్కలంగా ఉన్నాయన్నారు. గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని, పాత్రలపై మూతలు పెట్టడం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతలు పాటించాలని సూచించారు.

ఉద్యోగోన్నతి పొందిన ఎస్ఐలకు అభినందన

ఎస్ఐలను అభినందిస్తున్న సీపీ సునీల్‌దత్

మామిళ్లగూడెం, జూన్ 29 :ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో వివిధ పోలీస్ స్టేషన్లలో ఏఎస్ఐలుగా విధులు నిర్వహిస్తూ ఎస్ఐలుగా ఉద్యోగోన్నతి పొందిన వారిని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అభినందించారు. శనివారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కట్టా సుబ్బారావు, జీ.భీమా, విష్ణుమూర్తి, కె.సుబ్బారావు పాల్గొన్నారు. వీరికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పోస్టింగ్‌లు కేటాయిస్తూ ఐజీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

ఎంపీడీవో రమేష్‌కు సన్మానం

వేంసూరు, జూన్ 29 : ఎంపీడీవో కార్యాలయానికి వచ్చే ప్రజలు, నాయకులను ఆత్మీయంగా నవ్వుతూ పలకరిస్తూ వారి సమస్యలను పరిష్కరించగల సమర్థత ఉన్న అధికారి ఎంపీడీవో గడ్డం రమేష్ అని, ఎంతో నిబద్ధతతో పనిచేశారని డీఆర్‌డీఏ పీడీ, స్థానిక సంస్థల ఇన్‌చార్జి అడిషనల్ కలెక్టర్ సన్యాసయ్య అన్నారు. వేంసూరు ఎంపీడీవోగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన రమేష్‌ను వివిధ పార్టీల నాయకులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది శనివారం సన్మానించారు. రమేష్ ఎంతోమంది ఉద్యోగులకు ఆదర్శనమని కొనియాడారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, **AYULURI NAGAMANI,** CHANGED MY NAME AS **AYULURI NAGAMANI** W/O. AYULURI CHINNABASVI REDDY, R/O. H NO.7-57, KURNAVALLI, TALLADA, KHAMMAM DIST- 507167
KMM

WANTED

★**Corel Draw Photo Shop** Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639-All

CERTIFICATE MISSING

I, **Yathakula Charanteja,** S/o. Malsoor, R/O: Mohamadhapuram Village, Thirumalayapalem Mandal, Khammam Dist. I lost my Original Transfer Certificate **(Adm.No. :1928)** while travelling to Dhammapet TSWRS Jr.College to Khammam by Bus. Those who found it please inform to below number.
Cell :9959857795

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

జీఎంకు కిష్టారం కాలనీవాసుల వినతి

సత్తుపల్లిటౌన్, జూన్ 29 : మండలంలోని కిష్టారం గ్రామానికి చెందిన ఎస్సీ, బీసీ కాలనీవాసులు శనివారం కొత్తగూడెం జీఎం కార్యాలయంలో జీఎంను కలిసి తమ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ముఖ్యంగా వర్షాకాలం దృష్ట్యా ఇంటి పైకప్పుకు పరదాలు ఇవ్వాల్సిందిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ షాలెంరాజుకు విన్నవించారు. బీసీ, ఎస్సీ కాలనీ కమిటీ సభ్యులు రమేశ్, శ్రీను, సీత రాములు, కృష్ణ, అశోక్, ముత్తయ్య పాల్గొన్నారు.

మైనార్టీలపై దాడులను ఖండించాలి

సత్తుపల్లిటౌన్, జూన్ 29 : దేశంలో క్రిస్టియన్ మైనార్టీలపై దాడులు ఎక్కువయ్యాయని, ఈ దాడులను అందరూ ఖండించాలని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్ పేర్కొన్నారు. సత్తుపల్లిలోని ఎన్టీఆర్‌నగర్ క్రీస్తుసంఘం ప్రార్థనా మందిరంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో క్రిస్టియన్ మహిళను హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న ప్రసాద్, రహేలమ్మకు రూ.10 వేల సాయం అందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవికిరణ్, సామేలు, శ్రీనివాస్, బీ.వరప్రసాద్, ఎన్.యాకోబు, విజయ్‌కుమార్, దేవసహాయం, ఏసుపాదం, యోబు, పాల్‌రాజు పాల్గొన్నారు.

ఎన్నికల విధుల్లోని కార్లకు అద్దె చెల్లించాలి

సత్తుపల్లిటౌన్, జూన్ 29 : ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల విధుల కోసం వినియోగించిన అద్దెకార్లకు అద్దె చెల్లించాలని వాహనాల యాజమానులు, డ్రైవర్లు డిమాండ్ చేశారు. శనివారం తహసీల్దార్ కార్యాలయం నిరసన వ్యక్తం చేశారు. సెక్టార్ ఆఫీసర్లకు ఓం ఓటింగ్ కోసం నియోజకవర్గంలో 50 కార్లకు అద్దెకు తీసుకున్నారని, పదిరోజుల్లో అద్దె చెల్లిస్తామని చెప్పి నెలరోజులైనా అద్దె చెల్లించడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఈఎంఐలు కట్టుకోలేక పోతున్నామని, కిరాయిలు లేకపోవడం వల్ల ఇల్లు గడవడం లేదని వాపోయారు. మహేష్, శ్రీను, తిరుమలరావు, రహీం, వాసు, మాధవరావు, సోమశేఖర్, శివ, రాధాకృష్ణ పాల్గొన్నారు.

భద్రాచలానికి భక్తుల పాదయాత్ర

సత్తుపల్లి, జూన్ 29 : కల్లూరు మండల పరిధిలోని పేరువంచ గ్రామానికి చెందిన శ్రీరక్ష భక్త బృందం, గ్రామ నాయకుల ఆధ్వర్యంలో శనివారం భద్రాచలం శ్రీసీతారామ దేవస్థానానికి భక్తులు పాదయాత్రగా బయల్దేరి వెళ్లారు. గ్రామంలోని పాతరామాలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి పాదయాత్ర ప్రారంభించారు. కార్యక్రమంలో కీసర మోహన్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, భరత్, గోపాలరావు, మురళి, నరేశ్, కిరణ్, నాగేశ్వరరావు, శ్రీను పాల్గొన్నారు.

అర్హులకు 'గృహజ్యోతి' అందించాలి

పెనుబల్లి, జూన్ 29 : గృహజ్యోతి పథకం కింద అర్హులందరికీ జీరో కరెంట్ బిల్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్ర